ఆంధ్ర రాజధానిలో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్









(1) కర్నూలు బహిరంగసభలో ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఉపన్యసించడానికి కారులో వస్తున్నప్పటి ఫొటో (2) సభలో ప్రెసిడెంట్ ఉపన్యాస దృశ్యం (3) సభలో పాల్గొన్న ప్రేక్షకులు (4) స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొనడానికి వెళుతున్న ప్రెసిడెంట్ (5) స్వాతంత్ర్య దినోత్సవం నాడు పోలీసుదళాల వందనాన్ని స్వీకరిస్తున్న ప్రెసిడెంట్ (6) ఆంధ్ర రాజభవనంలో ప్రెసిడెంట్ స్వాతంత్ర్య దినోత్సవంనాడు చేసిన విందుకు వచ్చిన అతిథులలో కొందరు

ఆంధ్రప్రభ — వివిధవ్యాసానుబంధం

ముస్సోలినీ అడుగు జాడలలో బుడతకీచు డిక్టేటర్ సాలజార్

"పోర్చుగల్ ప్రజలే నేడు బానిస బ్రతుకు బ్రతుకుతున్నారు"

డాక్టర్ గైతోండే

సాలజార్ పూర్వులు గోవాను దొంగిలించారు. దొంగతనమనేది నాలుగు వందల సంవత్సరాలు గడిచినా దొంగతనమే.

గోవాను నాలుగు శతాబ్దాలక్రితం పోర్చుగీసువారు జయించారు. 1497 లో వాస్కోడిగామా లిస్బన్‌నుంచి గుడ్‌హోప్ అగ్రమీదుగా హిందూదేశానికి వచ్చాడు. అక్కడినుంచి కాలికట్‌కు వచ్చాడు. 1515 లో పోర్చుగీసు ఓడలు తూర్పున జావా, మొలుక్కా, దీవుల వరకు నడిచేవి. త్వరలోనే హిందూ మహాసముద్రం తీరప్రాంతాలలో కోటలవంటి వాణిజ్య కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. ఈ కేంద్రాలు క్రమంగా కుట్రలు, అవిద్యాలు, దౌర్జన్యాలతో వలసలుగా మారాయి. బర్బరులైన పోర్చుగీసు విజేతలు తాము వెళ్ళిన చోటెల్లా స్థానిక ప్రజల సంస్కృతి సంప్రదాయాలను ధ్వంసం చేశారు. విజేతల మతప్రచారానికి పునాదులు వేయడంకోసం దేవాలయాలను, మసీదులను ధ్వంసం చేశారు.

వీరులైన గోవా ప్రజలు ఎప్పుడూ పోర్చుగీసువారికి లొంగిపోలేదు. పోర్చుగీసివారి ఆధిపత్యం అత్యుచ్ఛదశలో వున్నప్పుడే కనీసం 28 సార్లు గోవనులు విప్లవం లేవదీశారు. ఈ 28 దిండిలోను కడపటిది 1913 లో జరిగింది. ఈ విప్లవంలో పోర్చుగల్ అధికారం వలోపి ప్రాంతంలోని సంతజజార్డు చౌకులోని చెట్లకు వేలుపురు గోవా జాతీయ నాయకులను ఉరితీశారు, అసంఖ్యాకులను ఆఫ్రికాలోని అడవులకు వలస పంపించివేశారు. ఆ ప్రాంతాలకు ఆ కాలంలో "తిరిగిరాని భూమి" అని పేరు.

పోర్చుగల్‌లో నేడున్నది "వివా సాలజార్" (సాలజార్ జిందాబాద్) ప్రభుత్వం "వివా సాలజార్" అని ఒక్కకేకనేసి మీరు వీడిపిడితే అది చేసుకోవచ్చు. ఈ నినాదం ఒక హంతకుని ఉరికంబాలనుంచి తప్పించింది

సాలజార్ ఈ "చిత్తిబుద్ధి, బుద్ధి" గల యూరోపియన్ ప్రజలను నమ్మకస్థులైన తన బంధువుల సహాయంతో, ముసోలినీ విధానంలో పరిపాలిస్తాడు. పోర్చుగీ న్యాయ సూత్రాలు కొన్ని కీర్తిశేషులైన ఆనియంత అడుగుజాడల్లో రూపొందినవే.

సాలజార్ ఎన్నుకోబడిన ప్రధానిఅనిచెప్పు

డాక్టర్ గైతోండే

కోడం పట్టి అబద్ధం. అబద్ధాన్నే నిజద్ధి అని ప్రజలు నమ్మేవరకు ఊరికే ఏకరువు పెట్టడంలో నమ్మకమున్న రాజనీతి చతురుడు సాలాజార్. గోవా విషయంలో ఆయన అంటున్న మాటలు కూడా అలాంటివే. ఈ విషయంలో ఆతడు ప్రజలందరిని కొంతకాలం వరకు వెర్రివాళ్ళను చేశాడు. కొందరిని ఎల్లకాలం మోసం చేయవచ్చు కాని, అందరినీ అన్ని కాలాలూ మోసం చేయడం సాధ్యం కాదు. ఆయన మోసం మేమంతా గుర్తిందాము.

పోర్చుగల్‌లో ఎన్నికలవట్టి బూటకం. అక్కడ జరిగే సంఘటనలు కట్టుకథలకన్నా ఆశ్చర్యంగా వుంటాయి. ఒక ప్రాంతంలో వంద వోటర్లు వున్నారంటే వారిలో వదిమంది పోలింగుకు వస్తే ఘనం. వోటు చేసినవారు వదిమందిలోను తొమ్మిదిమంది ప్రతిపక్షానికి వోటు చేస్తారు. సాలజార్ అభ్యర్థిగావున్న వదవవాడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు ప్రకటించబడుతుంది. తర్వాత ఎన్నికలలో వోటర్ల జాబితాలో 91 మంది పేర్లే వుంటాయి.

లిస్బన్ వీధులలో నెహ్రూ పేరు ఎక్కడా వినిపించదు. ఎంతో గింజే గుసగుసగానే అడిస్తే వీధులలో కనుచూపు మేరలో యూనివర్సిటీలలో వున్న చిన్న సాలజార్లు లేనప్పుడే

ఒక డ్రామాకంపెనీ యజమాని పొరపాటున ఒకనారి ప్రసంగాలతో తికి కాలతదేశం చేస్తున్న కృషిని ప్రశంసించడంలో "నండిట నెహ్రూ ప్రపంచంలోని రాజనీతి నిపుణులలో అగ్రేసరుడు" అని అన్నాడు ఆనాటి నుంచి ఆ కంపెనీ యజమాని మరొక నాటకం ప్రదర్శించడమే అసంభవమైంది. ఆయనకు రాజకీయంగా గల హక్కులు తొలగించబడ్డాయి. అంటే వోటింగు అధికారం కోల్పోడం మాత్రమే కాదు; ఒక వృత్తిని అవలంబించే అధికారం కూడా కోల్పోవడమన్నమాట.

పోర్చుగల్‌లో వత్రికా స్వాతంత్ర్య మనేది లేదు. ఇక్కడ వత్రికా స్వాతంత్ర్య మని, వాక్ స్వాతంత్ర్యమని మీరు అంటుంటారు. అక్కడ వున్నదల్లా సాలజార్ స్వాతంత్ర్యమే.

గోవా విషయంలో ఇండియా వైఖరి న్యాయమైనదనే సంగతి పోర్చుగీస్ ప్రజలు గుర్తించడం ప్రారంభించారు. పోర్చుగీసు ప్రజల్లో నాల్గింట మూడు వంతులమంది సాలజార్ తరచు ఉదాహరిస్తున్న కిప్లింగ్ మాటల్లో తెల్లవారి బరువును (గోవాను) తొలగించుకుందామనే వారే ఇక గోవా పౌరులంతా ఇండియన్ యూనియన్‌లో చేరుదామనే వారే. "నీలువను కాపాడండి" "క్రైస్తవ నాగరికతను రక్షించండి." అనే నినాదాలకు గోవా పౌరులు ఏమీ మోసపోవడం లేదు. అందరినీ ఎల్లకాలం మోసం చేయడం సంభవం కాదుకదా!

పోర్చుగీస్ పోలీసుల బర్బర కృత్యాలకు మితిలేదు. రోమన్ చక్రవర్తులు క్రైస్తవ మతాన్ని ధ్వంసం చేయడానికి చేసిన దుష్టచర్యలను మనం హాలీవుడ్ చిత్రాలలో చూస్తుంటాముకదూ. సాలజార్ పనులు కూడా రోమన్ చక్రవర్తుల పనులలాంటివే. చరిత్రగతి చక్రమేమి క్రమమన్నారు గదా పెద్దలు. పోర్చుగీస్ పోలీసుల బర్బర చర్యలలో అవియవాలు పూడదీయడం, ఎముకలు

(మిగతా 2 వ పేజీలో)



మీ పళ్లకు ఈ ఉత్తమ సంరక్షణ అవసరము!

ఆక్టివ్ క్లోరోఫిల్‌కు తోడు 'కోలినోస్' నురుగు —పళ్లయొక్క ఆరోగ్యమునకు అత్యుత్తమమార్గము!

ఆక్టివ్ క్లోరోఫిల్‌గల అకుపచ్చని 'కోలినోస్' మీ పళ్లను తెల్లవిగా చేయుటయేకాక, దంతక్షయాన్ని కలిగించే క్రిములను కూడ తొలగించి మీ యిగుళ్లను గట్టిపరుస్తుంది. మరియు మీ ఊపిరిని గంటలతరబడి సువాసనతో ఉంచుతుంది!

దీని రహస్యము ఆశ్చర్యకరమైన 'కోలినోస్' నురుగులోనే ఉంది. ఇది ఆక్టివ్ క్లోరోఫిల్‌ను నోటిలోని ప్రతి మూలకు, బ్రష్ వెళ్లలేని చోట్లకు కూడ తీసుకొనిపోవును.

మీ డబ్బుకి ఎంతో ఎక్కువ విలువ నిచ్చును: 'కోలినోస్' నురుగు వలన మీకు అద్భుతమైన పొడుపుకూడ చేరుతుంది. ఒక పొడి బ్రష్ మీద అర అంగుళమే చాలు. ఆక్టివ్ క్లోరోఫిల్‌గల అకుపచ్చని 'కోలినోస్' టూత్‌పేస్టునే కొనండి!

'కోలినోస్' చిరునవ్వులో ఆరోగ్యం అగుపడుతుంది!

Kolynos

నినాదం!

ఇది ప్రళయ మిది విలయ
మిది మహా సమరం!
చిట్టి రాముని గుండె
చిందించె రుధిరం!

ఆ రక్తకణములే అశనిపాతములై
గోవా నిరంకుశత దావాగ్ని వేల్చు
భుగభుగల సెగలలో భూగోళి ముడికి
కళిఫిళిల రాజ్యకాంక్షలను గడ తేర్చు!

ఇది చదల తుది మొదల
విదళించు నినదం
కదన కేళిలోల
హృదయ సంగీతం!

కన్నతల్లుల మీద సన్నీల నాట్యం!
కన్నుదెఱచితి మిదే కదన మే నృత్యం.
నిటలాక్షు పెటపెటల నటిని గనవలెనా?
ఒక్క రోమము చాలు దిక్కులు వెలార్చు!

ఇది శాంతిపథ, క్రాంతి
కదన సంక్రాంతి.
ఇది మహోజ్వల సత్య
వేద ప్రాగ్జ్యోతి!

మా సుభద్రా దుర్గ మహనీయ చరిత,
మహిపాసురా! దురిత మద కోప భరిత
కిచకా! పాపి! దుష్కీర్తి! పలలాశా!
వాంచాలి నేత్రాగ్ని బడు బుడుతకీచా!

ఇది చరిత మిది భరిత
మిది కదన కవితా!
ఆసేతు శీతనగ
మతి రౌద్ర కలితా!

కోటి గొంతులగీతి గోవానుభూతి
దాటుకో కోట ఒకపూటలో శాంతి!
పచ్చినెత్తుట దడసి భగ్గుమన గోవా
ప్రభవించు దహియించు బడబాగ్నిలావా!

ఇది భ్రాంతి విభ్రాంతి
మదికి దిగ్భ్రాంతి
కదలు మిక దుర్వృత్తి
వదలి మాధాత్రి!

పరుగిడుము త్వరపడుము వడివడిగ బూచీ
భయద సత్యాగ్రహం బది బుడుతకీచీ
సంస్కృతీహీన! దుస్వార్థమిది ఛీ ఛీ!
నవ్య మానవ జగతి నవ్వు నిను జూచి!

ఇదియె తుది హెచ్చరిక
ఇదియె సందేశం!
పయనించు శ్రుతిమించు
భరతం! భరతం!

ఈ నేల మా నేల ఎందుకీ గోల?
మానాభిమానాల మఱచినా రేల?
నేల ఈనును నేన వేలు పది వేలు
కలవు ముప్పదికోట్లు కడిమి బలగములు!
మాది మాదీ భూమి మాదిరా గోవా
మంచి మాటలతో నె మల్లించు నావ!

—కె. సభా.



Godrej రిజిస్టర్డ్

గోద్రెజ్ టంబ్లర్

కప్పతాళము

సీలలేని నిర్మాణము

త్రుప్పు పట్టకుండుటకు "కాడ్మియమ్ ప్లేటింగ్"తో తీర్చి దిద్దిన ఉక్కు గొళ్లెము అమర్చబడింది.

అరకమువాటిలోనూ, దరలలోనూ మిక్కిలి ప్రశస్తమైనది. దృఢత్వము, భద్రత, పరిమితము.

రకము ఇంబనిరింగులో మార్గ దర్శకులు రు. 3-4 మాత్రమే (పన్నులు అదనము)

ఎక్కువ భద్రతకు గోద్రెజ్ ఇత్తడి లివర్‌కప్పతాళమును వాడుట జ్ఞాపకముంచుకోండి.

గోద్రెజ్ & బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కం. లి., స్థాపితము 1897

గృహమునకు, ఆఫీసునకు, ఆసుపత్రికి భద్రతా సామగ్రిని, ఉక్కు ఫర్నీచరు, ఉక్కు కిటికీలు...